క్లుప్తంగా

ఘనంగా స్వయం పాలన



చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం ఫ్లోరెన్స్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా దేశ భాగ్య విధాతలుగా, నవ భారత నిర్మాతలన్నారు. డీఈఓగా రెడ్డబోయిన దీపిక, ఎంఈఓగా ఎండీ ఆరిఫ్‌పాషా, హెచ్‌ఎంగా మధునిషా, 21 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం



గీసుకొండ : మండలంలోని మరియపురం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్నను గురువారం గ్రామంలోని పొదుపు సంఘాల మహిళలు, ఎంపీటీసీ వీరారావు, ఉపసర్పంచ్ చిరంజీవి సన్మానించారు. ఈ నెల 17నుంచి ఒడిసా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే జాతీయ సెమినార్‌లో పాల్గొనడానికి వారిద్దరు ఎంపిక కావడంతో పాటు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించినందుకు గ్రామసభలో వారిని సన్మానించి అభినందించారు.

విద్యార్థులకు స్నాక్స్ అందజేత



వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్నాక్స్ అందజేశారు. 30 రోజుల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందు వల్ల విద్యార్థులకు స్నాక్స్ అందిస్తామని హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ఉషారాణి, రాజు, లలిత్‌కుమార్, విజయ్, ఎం రాజు, అరుణదేవి, వీరస్వామి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు షర్మిల పాదయాత్ర

పర్వతగిరి : మండలంలోని ఏబీతండా, టూక్యనగర్ తండా, దౌలత్‌నగర్, పర్వతగిరి, గుంటూరుపల్లి, తురుకల సోమారం, చౌటపల్లి క్రాస్ వరకు వైఎస్ షర్మిల పాదయాత్ర ఉంటుందని వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ పాయాత్రలో భాగంగా పర్వతగిరిలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు.

ఉత్తమసేవా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హసన్‌పర్తి : జాతీయ ఉత్తమసేవా పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మీడియా అకాడమి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఇసంపల్లి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ, హసన్‌పర్తి, వర్ధన్నపేట మండలాలకు చెందిన ప్రజాసేవకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా రంగం, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ జాతీయ అవార్డు, ఉత్తమసేవ అవార్డు, జ్యోతిరావుపూలే అవార్డు, సావిత్రీబాయిపూలే అవార్డు, మదర్‌థెరిసా అవార్డు, ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులు అందజేయనున్నట్లు వివరించారు. ఈనెల 18న వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని భారతి డిగ్రీ కళాశాల మైదానంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 93931 84564, 97012 44568 నంబర్లలో సంప్రదించాలని వేణు సూచించారు.

'ఆరోపణలు మానుకోవాలి'

పర్వతగిరి : అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్‌వర్మ, ఉపసర్పంచ్ పెల్లి రమేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఏనుగల్‌లో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే రమేష్‌ల సహకారంతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు తక్కళ్లపల్లి భాస్కర్‌రావు చేస్తున్నారని అన్నారు. సంబంధిత పనులకు తన సొంత భూమిలో ఉన్న మట్టితో పాటు గుట్ట సమీపంలో మరికొంత మట్టిని తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేస్తున్నాడని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీకి చెందిన తౌర్రి పద్మ నిరాధారమైన ఆరోపణలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పద్మను బహిష్కరించినప్పటికి పార్టీ పేరు చెప్పుకుంటూ ఇలాంటి తప్పుడు చర్యలకు పాల్పడుతోందని వివరించారు. కార్యక్రమంలో గంధం బాలరాజు, దమ్మిశెట్టి నర్సింగం, మాసాని వెంకట్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రదర్శన



సంగెంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



గీసుకొండ: తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న గుడిసెవాసులు

గీసుకొండ : మండలంలోని కొనాయమాకుల నుంచి గీసుకొండ తహసీల్దార్ కార్యాలయం వరకు పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ.10ల సాయం అందించాలంటూ ఎంసీపీఐ(యూ)ఆధ్వర్యంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాలు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం కనికరించడం లేదని అన్నారు. కబ్జా కోరులు, రియల్టర్‌లు, నాయకులు భూ అక్రమణకు పాల్పడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. పేదలు గుడిసెలు వేసుకుంటే తొలగించి దహనం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ డివిజన్ కార్యదర్శి మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కనకం సంధ్య, మండల కార్యదర్శి కందికొండ కుమారస్వామి, సహాయ కార్యదర్శి గూడ సురేశ్, గుడిసెవాసులు పాల్గొన్నారు.

పేదలకు స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలి

సంగెం : మండలంలోని పేదలకు స్థలాలు కేటాయించి, ఇళ్లు మంజూరు చేయాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. గురువారం సంగెంలో ర్యాలీ నిర్వహించి ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి నిరుపేదలు సొంత ఇళ్లు లేక కిరాయి ఇళ్లల్లో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు పేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూములను వెంటనే పేదలకు పంచాలన్నారు. లేకుంటే నిరుపేదలు ఆ స్థలాల్లో గుడిసెలు వేసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామారావు, భవాని, జ్యోతి, కవిత, జితేందర్, రాధిక, లక్ష్మి, దూడయ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో రైతులకు ఇబ్బందులు



మాట్లాడుతున్న భూక్యా గోపాల్‌నాయక్

చెన్నారావుపేట : నిరంతర విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని విమర్శించారు. 24గంటల విద్యుత్‌ను రైతులకు అందిస్తున్నామని చట్టసభలో పూటకో మాట చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. ఏసీడీ చార్జీల రూపంలో ప్రతి ఇంటికి రూ.1,500 నుంచి రూ.3,000 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. అదనపు విద్యుత్ చార్జీలు వసూలు చేయకుండా అంతరాయం లేకుండా 24గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మంచాల సదయ్య, నన్నెబోయిన రమేష్, సర్పంచ్‌లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, సంపత్‌రెడ్డి, తాళ్లపెల్లి నర్సయ్య, బండి హరిష్, రూపిక శ్రావణ్‌తో పాటు పలువురు ఉన్నారు.

కౌలు రైతుల ఆవేదన

వర్ధన్నపేట : మండలంలోని ప్రతి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎస్సారెస్పీ కాల్వ కింద రామోజీ కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన భూక్యా మల్లేశ్ నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేశాడు. కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో పంట ఎండిపోయే స్థితికి చేరుకుంది. దీంతో చేసేదేమి లేక చైనా ఆయిల్ ఇంజన్ కొనుగోలు చేసి ఎస్సారెస్పీ కాల్వ నీటిని తోడుతూ పంటకు నీరందిస్తున్నాడు. రోజుకు రూ.వెయ్యి అవుతుందని పంట కాలం 70 రోజులు ఉందని తెలిపాడు. దీంతో పెట్టుబడి, కౌలు పోతే తనకు ఏమి మిగలదని ఆందోళన చెందుతున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేయాలని రైతన్నలు కోరుతున్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ



మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

నల్లబెల్లి : మండల కేంద్రంలో శ్రీ సమ్మక్క–సారలమ్మ అమ్మవార్ల విగ్రహాలు (గద్దెలు) గురువారం వైభవంగా ప్రతిష్ఠించారు. భక్తి శ్రద్ధలతో సమ్మక్క–సారలమ్మలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి ప్రవీణ్ కుమార్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, నాగెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఎంపీడీఓ కొమురయ్య

సంగెం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఆవిర్భావ వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఎంపీడీఓ కొమురయ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు రవి, నాయకులు శ్రీను, ఉపేందర్, లింగమూర్తి, దేవసింగ్, జేఈ గణేష్, టీఏలు రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హర్షణీయం

పర్వతగిరి : దేశ చరిత్రలో విశ్వకర్మల కోసం కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం హర్షణీయమని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు బండ్లోజు నర్సింహచారి, ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి సతీష్‌కుమార్ సంయుక్తంగా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ పేరుతో విశ్వకర్మ హస్తకళల, చేతివృత్తుల అభివృద్ధి కోసం ఆర్థిక ప్యాకేజీని ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేర్కొనడం ఆనందంగా ఉందన్నారు. తమను గుర్తించి అభ్యున్నతికి ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వరస్వామి కల్యాణం



ఖానాపురం: కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

ఖానాపురం : మండలంలోని ధర్మారావుపేటలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఇందులో భాగంగా సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్, కార్యక్రమ నిర్వాహకులు మాద్రాజు వెంకన్న–రేణుక దంపతుల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలను భక్తి శ్రద్ధల నడుమ చేపట్టారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాయపర్తి: స్వామివారిని ఊరేగిస్తున్న గ్రామస్తులు

వేంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలు

రాయపర్తి : మండలంలోని సన్నూరు వెంకటేశ్వరపల్లిలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 31న బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం హనుమత్ వాహన సేవ, నమ్మాళ్వార్‌కు స్నపన, తిరుమంజనం, గరుడ వాహన సేవ, నమ్మాళ్వార్, పరమ పదోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వరస్వామిని గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు, రమణాచార్యులు, పొన్నం కుమారస్వామి పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయం

దామెర : మహిళల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో మహిళా సమాఖ్య, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పారు. మహిళలకు, ప్రభుత్వానికి నడుమ గ్రామైఖ్య సంఘాలు వారధిగా పని చేస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో కొత్తగా 42 మహిళా సమాఖ్య భవనాలు నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. నగరంలో నిర్వహిస్తున్న దామెర శాఖ బ్యాంకును మండలంలో ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. తొలుత మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీఓ ఎం.వెంకటేశ్వర్‌రావు, లింగారెడ్డి, ఏపీఎం రూనీస్, గుర్రం రమేష్, జెడ్పీటీసీ గరిగె కల్పన కృష్ణమూర్తి, బిల్లా రమణారెడ్డి, జాకీర్ అలీ, పోలం కృపాకర్‌రెడ్డి, గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులకు వరం కేంద్ర బడ్జెట్

బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి



దుగ్గొండి: మాట్లాడుతున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి

దుగ్గొండి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద, మధ్య తరగతి ప్రజలకు చేయూత నిచ్చే విధంగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం ఆ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామస్థాయి ఇంటింటికి ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో నల్లబెల్లి సుదర్శన్, మోకిడె ప్రభాకర్, మాచర్ల దేవేందర్‌గౌడ్, పెంచాల సతీష్, ఏరుకొండ కరుణాకర్, బొల్లెపల్లి రాము, నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ అధ్యక్షులు సైనికుల్లా పని చేయాలి

నర్సంపేట : రాబోయే ఎన్నికల్లో బూత్ అధ్యక్షుల పాత్ర కీలకమని, సైనికుల్లా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. బూత్ స్థాయిలో కేంద్ర పథకాలను ప్రజలకు చేరే విధంగా బూత్ అధ్యక్షులు చూడాలని అన్నారు. కార్యక్రమంలో రామాంజనేయ, మల్యాల సాంబమూర్తి, అమల, పుట్ట కవిత,చింతం విజయరాణి, చిలువేరు రమేష్, శీలం సత్యనారాయణ, కునమల్ల పృథ్వీరాజ్, గుంటి వీరప్రకాశ్, గూడూరు సందీప్, సామల ప్రవీణ్, విజయ్‌సింగ్, రాకేష్, దుగ్యాల సమ్మయ్య వివిధ బూత్, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలపడాలి



కాట్రపల్లిలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

రాయపర్తి : మహిళలు ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెర్కవేడు, కాట్రపల్లి గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీనిధి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు చిన్నాల తారశ్రీ, రాజబాబు, బండి అనూష, రాజబాబు, బోనగిరి ఎల్లయ్య, సంధ్యసోమన్న, ఏపీఎం పులుసు అశోక్‌గౌడ్, సీసీలు దేవేంద్ర, యాదగిరి, బొమ్మెర వీరస్వామి, మండల శ్రీధర్, ట్రైనర్లు మహమూద, టి రమ తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచాలి



దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎంఈఓ రత్నమాల

చెన్నారావుపేట : విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచాలని ఎంఈఓ రత్నమాల అన్నారు. మండల కేంద్రంలోని జల్లీ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలో ఉపాధ్యాయ బదిలీల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల బదిలీల దరఖాస్తులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాపమ్మ, రజిని, ఉపాధ్యాయులు హమిదాబాను, కట్టస్వామి, ఉమాశంకర్, కొంరయ్య, ఎంఆర్‌ఎస్ సిబ్బంది అశోక్, స్వప్న, యాదగిరి, సీఆర్‌పీలు సంపత్, బాలు, శిల్ప, తదితరులు ఉన్నారు.

'ఉపాధి'ని వ్యవసాయానికి అనుసంధానించాలి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ విజేందర్
- 30మంది సర్పంచ్‌లకు నలుగురే హాజరు



సర్పంచ్‌లు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

చెన్నారావుపేట : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి రైతులను ఆదుకోవాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాదావత్ విజేందర్ అన్నారు. ఈ మేరకు మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు తమ సర్వే నంబర్ల ఆధారంగా పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఈ కేవైసీని తప్పని సరిగా చేసుకోవాలని తెలిపారు. ఉద్యానశాఖ అధికారి జ్యోతి మాట్లాడుతూ సబ్సిడీ మోటర్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఇష్టానుసారంగా బిల్లులు వేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాకుండా కేసులు నమోదు చేస్తున్నారని సర్పంచ్‌లు అడుగగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు బిల్లులు వసూలు చేస్తున్నామని, కేసులు పెడుతున్నామని, దానికి తాను ఏమి చేయలేనని ఏఈ అన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

సభకు సర్పంచ్‌ల గైర్హాజరు

మండల అభివృద్ధిపై జరిగే సర్వసభ్య సమావేశానికి 30మంది సర్పంచ్‌లకు గాను నలుగురు మాత్రమే హాజరయ్యారు. దీంతో గ్రామ ప్రథమ పౌరులకు సర్వసభ్య సమావేశంపై ఎంతవరకు గౌరవం ఉందో అర్థమవుతోంది. అధికారులు సభకు హాజరైతే వారి గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్చ జరుగుతుంది. కాని సర్పంచ్‌లు హాజరుకాకపోవడంపై పలు రకాలుగా చర్చించుకోవడం విశేషం. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, ఎంపీడీఓ భారతి, డీటీ మధుసూదన్, ఎంపీఓ ప్రకాష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్సంపేట/చెన్నారావుపేట : చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్ రాధారపు సాంబరెడ్డి, నర్సంపేట పట్టణానికి చెందిన ఉడుగుల వీరస్వామి గురువారం గుండెపోటుతో మృతిచెందారు. కాగా, పలువురు నాయకులు సాంబరెడ్డి, వీరస్వామి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్, బీఆర్‌టీయూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, రాయిడి రవీందర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, వేములపల్లి ప్రకాశ్‌రావు, ఎంపీపీ బాదావత్ విజేందర్, బత్తిని శ్రీనివాస్, కౌన్సిలర్లు, గోనె యువరాజు పాల్గొన్నారు. పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, బానోత్ పత్తినాయక్, ముద్దసాని సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పెద్ది, మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట సొసైటీ మాజీ చైర్మన్ రాధారపు సాంబరెడ్డి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. కాగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు. అలాగే బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి



వర్ధన్నపేట: కళ్లద్దాలు ఇస్తున్న అంగోత్ అరుణ



నర్సంపేట రూరల్: పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



పర్వతగిరి: కరపత్రాల పంపిణీ చేస్తున్న వెంకన్న

వర్ధన్నపేట : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు వినియోగించుకుని కళ్లను కాపాడుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంగోత్ అరుణ అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలోని 6వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, తోటకూరి రాజమణి, మంచాల రామకృష్ణ, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి 'కంటి వెలుగు'

పర్వతగిరి : మండలంలోని గోరుగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలో నేడు(శుక్రవారం) నుంచి కంటివెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని సర్పంచ్ వెంకన్ననాయక్ తెలిపారు. ఈ మేరకు గ్రామంలో కంటి వెలుగు కరపత్రాలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ అకిలి, ఆశ వర్కర్ రాధిక, చంద్రశేఖర్, భోజ్యా, హరిసింగ్, బుచ్చ, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' పరిశీలన

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఆకులతండాలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ మోతె కళావతి ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించారు. గర్భిణులకు, బాలింతలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఎంపీడీఓ ఇంద్రసేనారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు



గీసుకొండ : సీఎం కేసీఆర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు అన్నారు. గురువారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఇటీవల కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌లో చేరడానికి డబ్బు ఆశ చూపిస్తున్నారని ఎంపీపీ భీమగాని సౌజన్య అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ఆమె మొరం వ్యాపారులు, కాంట్రాక్టర్ల వద్ద చేస్తున్న వసూళ్ల దందా, బేరాలు తమకు తెలుసునని అన్నారు. ఇకనైనా ఆమె తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. ఎలుకుర్తి సర్పంచ్ పూండ్రు జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.